# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం 09 డిసెంబర్ 2025 | www.balagamtv.com | పేజీలు 4


## జీహెచ్ఎంసీలో ఇక 300 వార్డులు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

జీహెచ్ఎంసీ పరిమితుల విస్తరణ, కోర్ అర్బన్ రీజియన్ మొత్తం విలీనంతో నగర పాలనను మరింత సమర్థవంతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసిలో మొత్తం 300 వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ సోమవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. మెట్రోపాలిటన్ ఏరియా అర్బన్ డెవలప్మెంట్ శాఖ (ఎంఎయుడి) జారీ చేసిన జి.ఓ నంబర్ 266 ప్రకారం జీహెచ్ఎంసీ కమిషనర్ సమర్పించిన వార్డ్ రీ ఆర్గనైజేషన్ ఫ్రేమ్‌వర్క్ అధ్యయన నివేదికను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ అధ్యయనాన్ని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. విస్తరించిన నగర పరిమితులు, పెరుగుతున్న జనాభా గణాంకాలు, సేవల డెలివరీ అవసరాల ప్రకారం 300 వార్డులు అవసరమని కమిషనర్ ప్రతిపాదనలో వివరించినట్టు జీఓలో పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ చట్టం-1955 నిబంధనల ప్రకారం వార్డుల సంఖ్యను ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, ఈ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఎక్స్‌ట్రార్డినరీ గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశించారు. ముద్రణ శాఖకు 500 ప్రతులను ప్రభుత్వానికి అందించాలని కూడా సూచించారు. జీహెచ్ఎంసీలో వార్డుల పునర్విభజన, భవిష్యత్తులో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలకు కీలకంగా మారనుంది.

### రైజింగ్ 2047లో

# ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమవ్వాలి



- '2034లో 1 ట్రిలియన్, 2047లో 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ లక్ష్యం
- తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ
- అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం
- పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం
- కష్టమనిపించినా సాధిస్తాం అసాధ్యమూ సాధ్యం చేస్తాం
- యువ రాష్ట్రం నుంచి దేశానికి జీడీపీలో 10% వాటా లక్ష్యం
- సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో సమున్నత అభివృద్ధే లక్ష్యం
- గ్వాంగ్‌డాంగ్ మోడల్ మాదిరి ప్రపంచ స్థాయి వృద్ధి లక్ష్యం
- సీఎం రేవంత్‌రెడ్డి
- దూరదృష్టితోనే అభివృద్ధి సాధ్యం : గవర్నర్
- భారత్ ఫ్యూచర్ సిటీలో అద్భుతంగా ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణను దేశంలో ఒక సమున్నతమైన స్థానంలో నిలపాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుడుగు వేసిన మా ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలషించారు. దీక్షా సంకల్పంతో నిర్దేశించుకున్న లక్ష్య సాధనలో అందరి మద్దతు, సహాయ సహకారాలను కావాలని పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, మేధావులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత్ ఫ్యూచర్ సిటీ (మీర్‌ఖాన్‌పేట్)లో అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 తొలిరోజు సదస్సు ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ , ఇతర ప్రముఖులతో కలిసి ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. దేశ, విదేశాల నుంచి అతిరథ మహారథులు హాజరైన ఈ సదస్సులో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, తెలంగాణ భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను సవివరంగా ఆవిష్కరించారు. "దేశానికి స్వాతంత్రం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకుని ఉత్సవాలు చేసుకునే 2047 నాటికి యువ రాష్ట్రమైన తెలంగాణ ఏం సాధించగలదని నిపుణులతో ఆలోచన చేసినప్పుడు తెలంగాణ రైజింగ్ 2047 ఆలోచనలకు బీజం పడింది. భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్ణయించుకుని సాధించాలని సంకల్పించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో దేవుళ్ల ఆశీర్వాదం తీసుకోవడం, ప్రజల మద్దతు, సహకారం కోరడం మా సంప్రదాయం.

తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించుకున్న విజన్ లక్ష్యాల సాధన కోసం రాష్ట్రాన్ని సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. అన్న మూడు ప్రాంతాలుగా విభజన చేశాం. ఈ మూడు ప్రాంతాల్లో స్పష్టమైన విధానాలతో దేశంలోనే తెలంగా ణను మొట్ట స్థానంలో నిలపాలన్న లక్ష్యాలను నిర్దేశించాం. వాటినే క్యూర్, ప్యూర్, రేర్ అన్న మూడు ప్రత్యేక మండళ్లుగా విభజన చేశాం.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ
పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ
గ్రామీణ వ్యవసాయ రీజియన్ ఎకానమీ

ఈ లక్ష్యాల రూపకల్పనలో ప్రజల నుంచి అభిప్రాయాలను కోరాం. వారి అంచనాలు, ఆలోచనలు, కలలను మాతో పంచుకున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణులతో సంప్రదింపులు జరిపి వారి సహాయ, సహకారాలను తీసుకున్నాం. తెలంగాణ రైజింగ్ దార్శనికతను రూపొందించడంలో సహాయ పడినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ రకంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా బృహత్తరమైన సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన మేధావులు, నిపుణులు ఇందులో పాలుపంచుకోవడం తెలంగాణ అదృష్టంగా భావిస్తున్నాం.

వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ నిపుణులు హాజరైన ఈ రెండు రోజుల సమ్మిట్‌లో మీరందించే సలహాలు, ఆలోచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం స్వీకరిస్తుంది.1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు మన నాయకులు దేశాన్ని ముందుకు నడిపించడానికి దూరదృష్టితో ఆలోచనలు చేశారు. ఒక గొప్ప దేశంగా తీర్చిదిద్దడానికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి చర్చోపచర్చల అనంతరం ప్రజాస్వామిక, సార్వభౌమ, ప్రజాస్వామిక, లౌకిక, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాజ్యాంగాన్ని రూపొందించారు.

దేశ భవిష్యత్తుగా ఒక రోడ్ మ్యాప్ వేయాలని భావించిన మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లతో పాటు రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతోమంది నుంచి మేము ప్రేరణ పొందాం. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం మిగితా 4వ పేజీలో

### వందేమాతరం

## బ్రిటిష్ పాలనకు సింహస్వప్నం

- ప్రధాని మోదీ
- జాతీయ గేయం 150 ఏళ్ల వేడుకలపై లోక్‌సభలో చర్చ



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

వందేమాతరం కేవలం రాజకీయ స్వేఛ కోసం జపించిన మంత్రం కాదని, భారత మాతను వలసవాదపు సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి రూపుదిద్దుకున్న పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్ల వేడుకల సందరరేగా లోక్‌సభలో ప్రత్యేక చర్చకు శ్రీకారం చుట్టిన ఆయన, వందేమాతరం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ మాట్లాడుతూ "వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో భారతీయుల గళం. దేశాన్ని అనేక ముక్కలు చేయాలన్న ఆంగ్లేయుల కుట్రలను ఈ నినాదం ఛేదించింది. బ్రిటిషర్లకు వందేమాతరం సింహస్వప్నం అయింది. మాత ృభూమిని దాస్యపు సంకెళ్ల నుంచి విడిపించే శక్తిని ప్రజల్లో నింపింది" అన్నారు. 1857 స్వాతంత్ర్య సమరానంతరం ఒత్తిడులు పెరిగినా, దేశభక్తితో వందేమాతరం రచించబడిందని మోదీ పేర్కొన్నారు. దేశంలోని ప్రతి సంక్షోభ సమయంలో ఈ గేయం ప్రజలకు దారిదీపమై నిలిచిందని గుర్తుచేశారు.

"బంగాల్ ఐక్యతకు వందేమాతర పాత్ర అపారమైనది. ఈ నినాదం ఉచ్చరించకూడదని బ్రిటిషర్లు నిషేధం విధించారు. అయినా ప్రజలు వెనుకడుగు వేయలేదు. చిన్నారులు కూడా వీధుల్లో వందేమాతరమే నినదించారు. ఈ నినాదాలు తట్టుకోలేక బ్రిటిషర్లు దారుణాలకు ఒడిగట్టారు." వందేమాతరం కోసం ఎందరో ఉరిశిక్షలు ఎదుర్కొన్నారని, మరణ శిక్షల ముందు కూడా విప్లవకారులు వందేమాతరం నినాదాలు చేసినట్టు మోదీ గుర్తుచేశారు.

ఈ సందర్భంగా వందేమాతరం విషయంలో కాంగ్రెస్ వైఖరిపై కూడా ప్రధాని ఆరోపణలు చేశారు."జాతీయ గేయంపై జవహర్‌లాల్ నెహ్రూ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని ఆయన భావించారు" అని మోదీ విమర్శించారు. బంగాల్ మేధోసంపత్తి, విభజించి పాలించు బ్రిటిష్ వ్యూహాలను ఛేదించిందని ప్రధాని పేర్కొన్నారు. 1905లో బెంగాల్‌ను విభజించినా, వందేమాతరం దేశ ఐక్యతకు ధ ృడమైన పునాది వేసిందని చెప్పారు.

## బెంగాల్ ఎన్నికల కోసమే వందేమాతరంపై చర్చ



- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

వందేమాతరం 150 ఏళ్ల సందరరేగా లోక్‌సభలో జరిగిన చర్చ రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వహించిదేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. త్వరలో జరగనున్న బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ద ృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వందేమాతరం అంశాన్ని లేవదీసిందని ఆరోపించారు. జాతీయ గేయం మీద చర్చ ఎందుకు అవసరమైందో ప్రధాని స్పష్టం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జాతీయ గేయంపైనా రాజకీయాలు చేయడమంటే దేశభక్తి విలువలను దిగజార్చడమేనని ప్రియాంక తీవ్రంగా విమర్శించారు. స్వాతంత్ర్యం కోసం నెహ్రూ అనేకసార్లు జైలును ఎదుర్కొన్నారని, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన నేతలపై బోగస్ ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి ద ృష్టి మరల్చుతోందని అన్నారు.

"వందేం మాతరం జాతీయ గేయం. అయితే అది మీద చర్చ ఎందుకు? రెండు కారణాలు ఉన్నాయి. మొదటిదిబంగాల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. రెండోది స్వాతంత్ర్య సమరయోధులపై కొత్త ఆరోపణలు చేస్తూ ప్రజల ద ృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యం. దేశ ప్రజలు ఉపాధి, ఉద్యోగాలు లేక ఆందోళనలో ఉన్నారు. కానీ ప్రధాని గతాన్నే తవ్వుతున్నారు" అని విమర్శించారు. ప్రధాని మోదీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ప్రియాంక గాంధీ కఠిన మాటలు పలికారు.

"నెహ్రూ సుభాష్ చంద్ర బోస్‌కు వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టవచ్చని రాశారని మోదీ చెప్పారు. కానీ ఇది అర్థ సత్యం మాత్రమే. నెహ్రూ లేఖలో మిగతా చరణాలు మతతత్వవాదులు రాసినవని కూడా చెప్పారు. ఆ భాగాన్ని మోదీ ?????ంచారు" అని పేర్కొన్నారు. 1937లో నెహ్రూ బోస్‌కు రాసిన లేఖను ఆమె సభలో చదివి వినిపించారు. "అంబేద్కర్, శ్యామా ప్రసాద్ ఉన్న సభే రెండు చరణాలను ఆమోదించింది అప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదు?" "ఆ రోజు సభలో బాబాసాహెబ్ అంబేద్కర్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఉన్నారు. అప్పుడే వందేమాతరంలోని రెండు చరణాలను మాత్రమే ఆమోదించారు. మరి వారు ఎందుకు వ్యతిరేకించలేదు?" అని ప్రశ్నించారు. ప్రధాని తరచూ నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలపై దాడులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. "మీరు నెహ్రూ తప్పుల జాబితా తయారు చేయండి. పార్లమెంట్‌లో పెద్ద చర్చ పెట్టండి. సిద్ధంగా ఉన్నాం" అని ప్రియాంక సవాల్ విసిరారు.

### వికసిత్ భారత్ -2047లో

## తెలంగాణ రైజింగ్ భాగం



- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో ముందుకెళ్తున్నదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. సోమవారం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మట్లాడారు. వికసిత్ భారత్ -2047లో తెలంగాణ రైజింగ్ కూడా ఒక భాగమని తెలిపారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ అడుగులు వేస్తున్నదని చెప్పారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుందని చెప్పారు. మహిళల సాధికారత దిశగా బస్సుల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించారని తెలిపారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం ఆవిష్కరణలతో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నదని తెలిపారు. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నదని కితాబిచ్చారు.. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత అభివృద్ధి దిశగా వెళుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు సోలార్ ప్రాజెక్టులను అప్పగించారని గుర్తుచేశారు. విద్యరంగాన్ని బలోపేతం చేసే క్రమంలో సమాజాన్ని భాగస్వాములను చేశారనీ, పారదర్శకత, జవాబుదారీతనం, వ్యూహాత్మక ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. పర్యావరణాన్ని, చెరువులను కాపాడుతూ మహిళా సంఘాల జీవనోపాధికి ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు నేడు మనం చేసే పనిపై ఆధారపడి ఉంటుందనీ, ఆ దిశగా మౌలిక సదుపాయాల కల్పనను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిందని గవర్నర్ వివరించారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని తెచ్చిందని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, మానవ వనరుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రధాని వికసిత్ భారత్ -2047 కోసం గట్టి దార్శనికత, లక్ష్యాలను నిర్దేశించుకుని, స్పష్టమైన ప్రణాళిక, కార్యాచరణతో ముందుకెళ్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ముందుకెళ్తోందని చెప్పారు. భవిష్యత్ నిర్మాణం కోసం, గతం నుంచి పాఠాలు నేర్చుకోవాలని గవర్నర్ సూచించారు.

### విద్యుత్ వ్యవస్థను

## సమూలంగా మారుస్తాం



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ 2047 నాటికి అత్యంత శక్తివంతంగా ఎదిగేలా లక్ష్యాలను నిర్దేశిం చుకుని ముందుకు సాగుతున్నామనీ, తమ దార్శనికత వెనక జాతీయావాద దృక్పథం, ప్రయోజనం, దృఢమైన సంకల్పం ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. విద్యుత్ వ్యవ స్థను సమూలంగా మార్చే విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. మరింత సౌర విద్యుత్, బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, అవసరాన్ని బట్టి మారే థర్మల్ ప్లాంట్లు, బలమైన కరెంట్ గ్రిడ్లు, డిజిటల్ పంపిణీ వ్యవస్థలు కావాలనీ, వాటికి అవసరమైన డబ్బులను ప్రభుత్వం సమకూర్చడంతో పాటు గ్రీన్ బాండ్లు, ప్రత్యేక లోన్లు, ఇతర ప్రపంచ సంస్థల నుంచి సమీకరించే అవకాశాలపై పరిశీలిస్తున్నామన్నారు. సోమవారం ఫ్యూచర్‌సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ భవిష్యత్తు ఇంధనం-గ్రీన్ ఎనర్జీ దిశలో ముందడుగు అంశంపై ఆయన మాట్లాడారు. 2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల (3 ట్రిలియన్) ఆర్థిక శక్తిగా ఎదగడం, భారత స్థూల జాతీయ ఉత్పత్తిలో (జీడీపీ) పదిశాతం వాటా తెలంగాణా నుంచే రావాలన్నది తమ ఆశయమని తెలిపారు. పర్యావరణ హిత ఇంధనానికి అత్యంత ప్రాధాన్యమి స్తున్నామన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద 'ఎలక్ట్రిక్ బస్సుల' వ్యవస్థను 2030 నాటికి హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని చెప్పారు. రాష్ట్రంలో మరో 20 గిగా వాట్ల పున రుత్పాదక ఇంధన శక్తిని సృష్టించు కోవడంపై ప్రణాళికలు రచిం చామని తెలిపారు. పచ్చదనాన్ని పెంచడం, కాలు ష్యం లేని పరిశ్రమలను ఆహ్వానిం చడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న జిల్లాల్లో టూరిజం, ఆహార శుద్ధి, బట్టల పరిశ్రమలు, సోలార్ ఉత్పత్తుల తయారీ, తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయొచ్చన్నారు. చిన్న పరిశ్రమలకు సాయం చేస్తామనీ, బొగ్గు ఆధారిత జిల్లాలను పచ్చని ఆర్థిక కేంద్రాలుగా మారుస్తామని హామీనిచ్చారు.

## తొలిరోజు

## రూ.2.43 లక్షల కోట్ల ఒప్పందాలు

- ట్రంప్ మీడియా రూ. లక్ష కోట్ల పెట్టుబడులు : సంస్థ డైరెక్టర్ ఎరిక్
- రూ.25 వేల కోట్లతో గ్రీన్ డేటా సెంటర్ల ఏర్పాటు : అదానీ గ్రూప్
- సింగపూర్‌కు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్ల పెట్టుబడులు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తొలి రోజు భారీగా ఎంవోయూలు కుదిరాయి. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ తదితర రంగాల్లో వివిధ కంపెనీలతో రూ.1.88 లక్షల కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్లు, గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.27 వేల కోట్లు, పునరుత్పాదక రంగంలో రూ.39,700 కోట్లు, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్లు, ఏవియేషన్ రంగంలో జీఎంఆర్ గ్రూప్‌తో రూ.15 వేల కోట్లు, తయారీ రంగంలో రూ.13,500 కోట్లు, ఉక్కు రంగంలో రూ.7 వేల కోట్లు, టెక్స్‌టైల్ రంగంలో రూ.4 వేల కోట్ల మేర ఒప్పందాలు కుదిరినట్టు ప్రభుత్వం వెల్లడించింది. కొరియా ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ట్రంప్ మీడియా,. అమెజాన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. అమెజాన్ సంస్థ తెలంగాణలో లాజిస్టిక్స్, రిటైల్ రంగాల్లో విస్తరణపై ఆసక్తి చూపింది. ఐకియా సంస్థ ప్రతినిధులతో సమావేశమై, టెక్స్‌టైల్స్, ఫర్నీచర్ తయారీ రంగాల్లో ఎంఎస్ఎంఈ భాగస్వామ్యంపై చర్చించారు. వియత్నాంకు చెందిన ప్రముఖ సంస్థ విన్ గ్రూప్ ప్రతినిధులతో సమావేశమై, ఎలక్ట్రిక్ వాహ నాలు, హెల్త్‌కేర్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఎలక్ట్రానిక్స్ రంగ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఫ్యూచర్ సిటీలో మాన్యు ఫ్యాక్చరింగ్ హబ్ స్థాపనపై చర్చించారు. ఎస్ఐడీబీఐ వరల్డ్ బ్యాంక్, వెస్ట్రన్ యూనియన్ ప్రతినిధులతో సమావేశమై, మిగితా 4వ పేజీలో

## ముఖ్యమంత్రిది ప్రైవేటు లిమిటెడ్ పాలన

- సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు



**బలగం టీవి, హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సూటిగా, తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. ఆత్మస్తుతి, అపనిందలతోనే పాలన సాగుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

"రెండేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి కూడా కనిపించదు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన. చేసిన ఒక్క మంచి పనైనా ప్రజలకు చూపగలడా?" అని ప్రశ్నించారు. "ప్రజాభవన్ ప్రజల కోసం కాదు జల్సాలు, విందులు, వినోదాల కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు%% రాత్రి గానాభజనాలు, విందులుఇది ప్రభుత్వమా, ఫంక్షన్ హాలా?" అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసిన ఒక రైతు సమస్య ఇప్పటికీ పరిష్కారం కాని ఉదాహరణను కూడా వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణను ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నంబర్ వన్‌గా నిలబెట్టామని, కానీ రేవంత్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని హరీష్ విమర్శించారు."రెండేళ్లలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది? ఎన్నికల హామీలు ఏవి అమలు చేశారో చెప్పాలి" అని సవాల్ విసిరారు.

రేవంత్‌పై ఆరోపణలు పెంచుతూ హరీశ్ మాట్లాడుతూ "కేసీఆర్ ఆరోగ్య తెలంగాణ కట్టాడు రేవంత్ తాగుబోతుల తెలంగాణ చేస్తాడు. ప్రతి ఊరికి పబ్బులు, బార్లు పెట్టుకోమని చెప్పే పాలన ఇది" అని విమర్శించారు. విద్యాశాఖను నడిపే వ్యక్తికి ఐటీఐ, ఐఐటీ తేడా కూడా తెలియదని వ్యాఖ్యానించారు.

పేదల పెళ్లిళ్లకు చేసి వచ్చిందేమిటని ప్రశ్నిస్తూ "మహిళలు 21 రోజుల బిడ్డలను తీసుకుని చెక్కుల కోసం తిరుగుతున్నారు. 980 కోట్లు పెండింగ్ఇది మీ సంక్షేమమా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి వ్యవస్థీకృతం చేసిందని ఆరోపిస్తూ హరీశ్ రావు కఠిన వ్యాఖ్యలు చేశారు. "బిల్లు రావాలంటే 30 శాతం ట్యాక్స్. భట్టి, పొంగులేటి, ఉత్తమ్, ఆర్‌ఆర్‌అందరూ పన్నులు తెచ్చారు. ఇవే మీ పాలనా ప్రమాణాలా?" అని దుయ్యబట్టారు.'రెండు ఏళ్లలో జర్నలిస్టులకు ఒక్క అక్రిడిటేషన్ కార్డు కూడా ఇవ్వలేదు" మీడియా సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శిస్తూ "జర్నలిస్టులకు రూ.1 కూడా ఇవ్వలేదు. రెండు ఏళ్ల వచ్చేసరికి మీడియాను కూడా మరిచిపోయారు" అని అన్నారు.


పవిత్ర (ఫైల్‌ఫొటో)


నిందితుడు ఉమా శంకర్

## మరదలిని చంపిన బావ

### హైదరాబాద్‌లో పట్టపగలే దారుణ హత్య

**బలగం టీవి, హైదరాబాద్**

పెండ్లి చేసుకోట్లేదని మరదలిని బావ చంపిన దారుణ ఘటన ముషీరాబాద్ డివిజన్ వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్ నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపూజీనగర్ నివాసముండే కాంతారావు, లక్ష్మి దంపతులకు పవిత్ర (19) కూతురు. ఆమె ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటోంది. పవిత్రను ఆమెకు వరుసకు బావయ్యే రహమత్‌నగర్ చెందిన ఉమాశంకర్ వివాహం చేసుకోవాలని భావించి అమ్మాయి తల్లిదండ్రులతో విషయం ప్రస్తావించాడు. అయితే అతను టైల్స్ వేసే పనిచేస్తూ జీవిస్తున్నాడు. అతని ప్రవర్తన నచ్చనివారు పెండ్లికి నిరాకరించారు. దాంతో కక్ష పెంచుకున్న ఉమా శంకర్ సోమవారం మధ్యాహ్నం ఇంట్లో తల్లీకూతుళ్లు ఉన్న సమయంలో వచ్చి లక్ష్మితో వివాహం ఎందుకు చేయరని వాదించాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో మరదలి మెడపై పొడిచి హత్య చేశాడు. దాంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. నిందితుడు పరారీలో ఉండగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ఫ్యూచర్ సిటీలో

## వంతారా జూపార్క్

- సీఎం సమక్షంలో ఎంవోయూ

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో రిలయన్స్ సంస్థతో కీలక ఒప్పందం కుదిరింది. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ నిర్వహిస్తున్న వంతారా వన్యప్రాణుల సంస్థ ఫ్యూచర్ సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. వంతారా యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా సీఎం వారికి హామీ ఇచ్చారు. వన్య ప్రాణుల సేవ అనే నినా దంతో వంతారా గుజరాత్‌లో జూ పార్క్‌ను నిర్వ హిస్తోంది. ఇది దేశంలో అతి పెద్ద జూ పార్క్‌గా మన్ననలు అందుకుంటోంది.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.
- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ..

**బలగం టీవీ, సిరిసిల్ల**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి



బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి భాస్కర్



**బలగం టీవీ, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. గ్రామ ప్రజలతో, సన్నిహితులతో, యువకులతో, మహిళలతో కలిసి సోమవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించి, తను చేయబోయే అభివృద్ధి పనులను వివరించి, ఈ నెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తన గుర్తు అయిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నాడు. నీలోజిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే తనను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటరు దగ్గరకు వెళ్లి ఉంగరం గుర్తుపై ఓటు వేసి,తనను గెలిపిస్తే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నీలోజిపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా వెన్నంటుంటానని అన్నారు. ప్రధాన సమస్య అయిన ఐదు లక్షల 4 వేల రూపాయలు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే ఆలయాల అభివృద్ధి, పార్కు తదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని, ఎవరి మాయమాటలకు నమ్మి మోసపోవద్దని హెూటర్లకు తెలిపారు.సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనుముల భాస్కర్ తో ప్రచారానికి యువత మహిళలు భారీ సంఖ్యలో వచ్చి ఆయన గెలుపుకు కృషి చేస్తున్నారు.

# గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తాను..

- అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాను..
- సర్పంచ్ అభ్యర్థి సుద్దాల మధు

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయనిపల్లి మండలం జగ్గారావుపల్లి సర్పంచ్ గా తనను గెలిపేస్తే ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి పాటు పడతానని సర్పంచ్ అభ్యర్థి సుద్దాల మధు తెలిపారు. గ్రామస్తులతో, మహిళలతో, యువకులతో కలిసి సుద్దాల మధు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 14 న ఎన్నికల్లో తన గుర్తు కత్తెర గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నాడు. యువత, మహిళలు, గ్రామస్తులు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని



వేడుకున్నాడు.గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ ప్రజల ఆశలు వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని, కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సుద్దాల మధుకు మద్దతుగా భారీ సంఖ్యలో ప్రజలు హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


# సరిహద్దు రన్ 2025..

- జైసల్మేర్-లాంగెవాలా అల్ట్రా మారథాన్‌లో ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ అనిల్ యాదవ్ అద్భుత ప్రదర్శన

**బలగం టీవీ, హైదరాబాద్**

రాజస్థాన్ – జైసల్మేర్ నుండి లాంగెవాలా వరకు నిర్వహించిన “ది బోర్డర్ రన్ 2025” అంతర్జాతీయ ప్రమాణాల 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్‌లో జిల్లాకు చెందిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ అనిల్ యాదవ్ పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎడారి ప్రాంతంలోని తీవ్రమైన వేడి–చలి, అలాగే ఎత్తైన ఇసుక టేకులు వంటి అనేక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, 100 కిలోమీటర్ల ఈ సుదీర్ఘ రన్‌ను కానిస్టేబుల్ అనిల్ యాదవ్ కేవలం 14 గంటలలో పూర్తి చేశారు. ఈ విజయం ఆయన అపారమైన ధైర్యసాహసాలను, అద్భుతమైన శారీరక, మానసిక దృఢతను ప్రదర్శించింది.

ప్రజాసేవలో ఉంటూనే ఇటువంటి కఠినమైన అల్ట్రా మారథాన్ ఈవెంట్లలో పాల్గొనడం ద్వారా ఫోర్స్‌లోని యువ సిబ్బందికి అనిల్ యాదవ్ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ మరియు ఇతర ఉన్నతాధికారులు కానిస్టేబుల్ అనిల్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి




క్రీడా పోటీలలో మరింత ప్రావీణ్యం సంపాదించి, జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో అనేక విజయాలు సాధించాలని వారు అనిల్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టు షాక్..

- క్యాట్ ఉత్తర్వులపై స్టే విధించిన ధర్మాసనం

**బలగం టీవీ, హైదరాబాద్**




ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలంటూ గతంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (%జాూు%) ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ ఉన్నత న్యాయస్థానం తాజాగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ఆమ్రపాలికి కేడర్ కేటాయింపు విషయంలో తాత్కాలికంగా అడ్డంకి ఎదురైంది. కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ అప్పీల్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. ఈ కేసుపై కౌంటర్ (ప్రతివాదన) దాఖలు చేయాలని ఐఏఎస్ ఆమ్రపాలికి సూచించింది. అనంతరం, ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను హైకోర్టు ఆరు వారాలకు వాయిదా వేసింది. తదుపరి విచారణ పూర్తయ్యే వరకు క్యాట్ ఉత్తర్వులు అమలులో ఉండవని హైకోర్టు స్పష్టం చేసింది.



# సర్పంచ్ అభ్యర్థి నల్ల మోహన్ కోసం కదిలిన మహిళా దండు

**బలగం టీవీ, బోయినిపల్లి**

నల్లమోహన్ ప్రచారానికి రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి గ్రామంలో ప్రచానికి గ్రామస్తులు, మహిళల భారీ మద్దతు. సర్పంచ్ ఎన్నికల్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా నల్లమోహన్ భారీ జన సందోహం మధ్య ప్రచారం నిర్వహించి, కత్తెర గుర్తుకు ఓటు వేసి, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఓటర్లను కోరారు. బోయినిపల్లిలోని పలు వార్డులలో నల్లమోహన్ ఇంటింటి ప్రచారం నిర్వహించి, గ్రామ అభివృద్ధికి ముందుకు వస్తున్నారని, ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, గ్రామంలోని యువతకు పెద్దపీట వేస్తూ, రన్నింగ్ ట్రాక్, జిమ్ము, హైమస్ లైట్లు, గ్రంథాలయ సుందరీ కరణ, తదితర సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నాను అని తెలిపారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

- ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందుంట
- సర్పంచ్ అభ్యర్థి ఉయ్యాల శ్రీనివాస్

**బలగం టీవీ, బోయినిపల్లి**



తనను తడగొండ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాతానని సర్పంచ్ అభ్యర్థి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఓటర్లకు తెలిపారు. ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ప్రజల మద్దతుతో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈనెల 14న జరిగే ఎన్నికల్లో తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు వస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందుంటు పరిష్కరిస్తానని తెలిపారు. ఎవరిని మాయ మాటలు చెప్పిన నమ్మవద్దని, మోసపోతే గ్రామం అభివృద్ధి వెనుక పడుతుందని,నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన టిప్పర్

### ర్యాపిడో డ్రైవర్, ఒక మహిళ మృతి

**బలగం టీవీ, హైదరాబాద్**




టిప్పర్ ఢీ కొట్టడంతో ర్యాపిడో బైక్ డ్రైవర్‌తో పాటు ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సుధీర్ కష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్ చెరు ప్రాంతానికి చెందిన కావరెడ్డి శ్రీకాంత్, జ్యోతి(32) దంపతులు. సూరారం వెంకటరమ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరు సూరారం జ్యోతి మిల్క్ కంపెనీ ఎదురుగా కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం భర్త కూరగాయలు తేవడానికి షాపూర్‌నగర్ మార్కెట్‌కు వెళ్లాడు. జ్యోతి దుకాణం తెరిచేందుకు ర్యాపిడో బైక్ బుక్ చేసుకొని ఇంటి నుంచి బయలుదేరింది. జ్యోతి మిల్క్ కంపెనీ వద్దకు వచ్చేసరికి వెనక నుంచి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి బలంగా వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. దాంతో ఆమెతోపాటు రాపిడో డ్రైవర్ సాయిబాబా నగర్, పాండు బస్తీకి చెందిన కె.సురేందర్ రెడ్డి (45) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటనతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న సూరారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన పక్కనే ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయింది. మృతి చెందిన సురేందర్ రెడ్డి మాలలో ఉన్నాడు.



# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

- **ప్రచారంలో దూసుకుపోతున్న నీలోజిపల్లి సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్**

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అనుముల భాస్కర్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. నీలోజిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే తనను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఈనెల 14న జరిగే సర్పంచి ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి, భారీ మెజార్టీ ఇయ్యాలని ఓటర్లను వేడుకుంటున్నాడు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటరు దగ్గరకు వెళ్లి ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే, ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నీలోజిపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా వెన్నంటుంటానని అన్నారు. ప్రధాన సమస్య అయిన ఐదు లక్షల 4 వేల రూపాయలు ఇప్పించేలా కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనుముల భాస్కర్ తో ప్రచారానికి యువత, మహిళలు భారీ సంఖ్యలో వచ్చి ఆయన గెలుపుకు కృషి చేస్తున్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా...

- **సర్పంచ్ అభ్యర్థి సుద్దాల మధు**

**బలగం టీవీ, బోయినిపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి సర్పంచ్ గా తనను గెలిపేస్తే ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి పాటు పడతానని సర్పంచ్ అభ్యర్థి సుద్దాల మధు తెలిపారు.ఈ నెల 14 న ఎన్నికల్లో తన గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, ఓటర్లను అభ్యర్థున్నాడు.యువత మహిళలు గ్రామస్తులు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వేడుకున్నాడు.గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామ ప్రజల ఆశలు వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అసంపూర్తిగా గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘ భవనం, వేణుగోపాల స్వామి ఆలయం నిర్మిస్తానని తెలిపారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు..

- **మల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి ఐల మౌనిక-శివరాములు**

**బలగం టీవీ, బోయినిపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి ఐల మౌనీక శివరాములు ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మల్లాపూర్, రేగులపల్లి గ్రామ ప్రజలను వేడుకుంటు న్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నామని తమను గెలిపిస్తే మల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. బ్యాలెట్ లో మూడో గుర్తు బ్యాట్ గుర్తు అని మల్లాపూర్, రేగులపల్లి గ్రామ ఓటర్లు బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని సర్పంచ్ అభ్యర్థి మౌనిక-శివరాం వేడుకుంటున్నారు.

# సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన చల్మెడ

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దాసరి దేవేందర్ తండ్రి దాసరి ఎల్లప్ప ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి స్వగ్రామమైన సిరిసిల్లలోని వెంకంపేటకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్ కుమార్, పాత్రికేయులు హింగే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్

**బలగం టీవీ, వేములవాడ:**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇంచార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

- **ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ..**

**బలగం టీవీ, కోనరావుపేట:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా తహసీల్ కార్యాలయానికి చేరుకొని భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు.

**కొనుగోలు కేంద్రాల్లో..**

కోనరావుపేట మండలం మల్కపేట, కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం



నగేష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌లకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి..

- **సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అమర్యాదకరం..**
- **బీఆంఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్**




**బలగం టీవీ, సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అమర్యాదకరమని, వాటిని వెంటనే వెనక్కి తీసుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, మాజీ మంత్రి కేటీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్ర సాధనకు ప్రాణం పెట్టిన కేసీఆర్‌పై, అలాగే రాష్ట్ర ఐటీ అభివృద్ధికి విశేష కృషి చేసిన మాజీ మంత్రి కేటీఆర్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగదని కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. కేసీఆర్ 10 ఏళ్లపాటు తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించారని, అలాంటి మహానాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ రంగాన్ని దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలబెట్టిన కేటీఆర్‌పై చేసిన నీచమైన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని రవి గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన సున్నితమైన అంశాలపై కూడా బాధ్యత లేకుండా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని రవి గౌడ్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇటువంటి ప్రవర్తన పునరావృతమైతే ప్రజలు మౌనంగా ఉండరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ద్యావనాపెల్లి సందీప్, సామల ఆదిత్య రామ్, జెస్వంత్, దేవులపల్లి వరుణ్, బాసాని అనీష్, రాము, భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతోనే అధికారంలోకి మోడీ

- **కాంగ్రెస్ నాయకులు**
- **వేములవాడలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం..**

**బలగం టీవీ, వేములవాడ:**



వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ పరిధిలోని 169వ బూతులో సోమవారం రోజున ఇంటింటికీ తిరిగి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానాలపై, ఎన్నికల అక్రమాలపై ప్రజలకు వివరించడం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ, కేంద్రంలో ఉన్న "మోడీ ప్రభుత్వం దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిందంటూ" ఇంటింటా ప్రచారం. ఇది ఓట్ చోరీ కార్యక్రమంలో భాగం" అని ప్రజలకు స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రజలను మోసం చేస్తున్న తీరును వివరిస్తూ, వారి మోసాలను ప్రజలందరికీ కాంగ్రెస్ శ్రేణులు తెలియజేయడం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతాను..

- **కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి ఇల్లందుల రాజేశం**

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని కొత్తపేట సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇల్లందుల రాజేశం తెలిపారు.ఎ లాంటి పదవి లేకున్న గతంలో తాను గ్రామ సమస్యల కోసం చేసిన పనులను వివరించి,ఈ నెల 14 న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించగరాలని, ఓటర్లను కోరారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే అవకాశాన్ని ప్రజలు ఓటు వేసి కల్పించాలని కోరారు.ముంపులో గురైన 75 కుటుంబాలకు ప్యాకేజీ ఇప్పించానని అలాగే గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశానని ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామంలో సమస్యలు పరిష్కరించడంతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని తెలిపారు.

# ప్రభుత్వ వైద్య సేవలు విస్తృతంగా అందించాలి



- ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి
- ఎన్.సి.డి స్క్రీనింగ్ పరీక్షలను పూర్తి చేసి అవసరమైన చికిత్స అందించాలి
- సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్ష

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ వైద్య సేవలపై విస్త ృతంగా అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై జిల్లా సమీక ృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో పోషక లోపాలను, అనీమియా నివారణ తొలగించే దిశగా ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ, ప్రసవాలు అధికంగా జరిగే విధంగా వైద్య సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు. ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని, 100 శాతం పూర్తి చేయాలని సూచించారు.

టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చని, టీబీ విస్మరిస్తే మరొకరికి సోకే ప్రమాదం ఉందని , టీబీ లక్షణాలు గల వారిని గుర్తించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సంయుక్తంగా ప్రత్యేక కార్యాచరణ పని చేయాలని ఆదేశించారు.

జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీ జీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఇంచార్జి డీసీ హెచ్ ఎస్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్ 2047లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కోసం పోరాడారు. 2014 లో సోనియా గాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ కలను సాధించు కున్నాం. దేశంలో ఒక కొత్త యువ రాష్ట్రంగా అవతరించింది. అలాంటి తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత ఇప్పుడు దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు ప్రారంభించాం. దేశంలో తెలంగాణ యువ రాష్ట్రం. ఈ రాష్ట్రం ఎంతో పెట్టుబ డులకు సానుకూల వాతావరణం, ఎన్నో అవకాశాలున్నాయి.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా నిర్ధేశించుకున్నాం. దేశ జనాభాలో తెలంగాణ దాదాపు 2.9% కలిగి ఉంది. జాతీయ జీడీపీలో దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి, దేశ జీడీపీలో 10% వాటాను తెలంగాణ అందించే విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం.ఈ సందర్భంగా ఒక ఉదాహరణను ప్రస్తావించదలచుకున్నాను. చైనాలోని గ్వాంగ్ - డాంగ్ ప్రావిన్స్ గురించి ఉదహరిస్తా. గ్వాంగ్ డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ఇతర ప్రావిన్స్‌కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులు సాధించడమే కాకుండా వృద్ధిని సాధించారు.తెలంగాణలో మేము కూడా ఆ నమూనాను అందిపుచ్చుకోవాలని నిర్ణయించాం. మేం చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందాం. మేమిప్పుడు ఆ దేశాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకోసం తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించాలని, పెట్టుబడులు పెట్టాలని, మాకు మద్దతు ఇవ్వడానికి వారిని ఆహ్వానించాం.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలు కొంత కష్టంగా అనిపించవచ్చు. కానీ వాటిని సాధించగలమన్న విశ్వాసం మాకుంది. ఈ విషయంలో మా బృందానికి చెబుతున్నదేమంటే.. కష్టంగా ఉంటే దాన్ని వెంటనే చేసి చూపిద్దాం. మీరది అసాధ్యమని భావిస్తే మరికొంత గడువిస్తాను.నిన్నటికంటే ఈరోజు నాలో మరింత నమ్మకం పెరిగింది. నిన్నటి రోజున అదొక కల, ఒక ప్రణాళిక. ఇప్పుడు మీరంతా మాకు మద్దతుగా నిలిచారు. దృఢసంకల్పంతో సాగిస్తున్న మా ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాం. మీ అందరి మద్దతు, సహకారంతో లక్ష్యాలను సాధించగలం.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తు ప్రణాళికలతో సాగుతున్న తెలంగాణ రైజింగ్‌కు తిరుగులేదు. ఒక మంచి సంకల్పంతో వేసిన ఈ ముందడుగులో మా లక్ష్యాలను సాధించ డానికి మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నా..” అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

# తొలిరోజు రూ.2.43 లక్షల కోట్ల ఒప్పందాలు

(మొదటి పేజీ తరువాయి)

స్టార్టప్ ఫండింగ్, యూనివర్సిటీ ఆఫ్ లండన్‌తో ఉన్నత విద్యా భాగస్వామ్య ఎంవోయూ కుదిరింది. సింగపూర్‌కు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియ త్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద కార్పొరేట్ సంస్థ అయిన అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ గ్లోబల్ సమ్మిట్ మొదటి రోజు ప్రకటించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమ్మిట్ ప్రతిబింబిస్తోందని అన్నారు. “రాష్ట్రంలో గ్రీన్ డేటా సెంటర్లు, రెన్యువబుల్ ఎనర్జీ, సిమెంట్, డిఫెన్స్, ఏరోస్పేస్, యూఏవీ టెక్నాలజీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూవీలను సైన్యానికి అందిస్తాం. రాష్ట్రాన్ని అగ్ర పథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది” అని కరణ్ అదానీ తెలిపారు.

# హెల్త్ విజన్-2047’ ద్వారా ప్రజలకు ఆర్థిక భద్రతతో కూడిన వైద్యం

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రతి పౌరునికీ మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రజాప్రభుత్వ లక్ష్యమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నొక్కి చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’లో భాగంగా “అందరికీ అందుబాటులో, తక్కువ ఖర్చుతో కూడిన, సమానమైన వైద్యం” అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో మంత్రి మాట్లాడారు. ‘హెల్త్ విజన్-2047’ ద్వారా ప్రజలకు ఆర్థిక భద్రతతో కూడిన వైద్యాన్ని అందిస్తామని వెల్లడించారు. ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు మూడంచెల విధానాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. నూతన ఉస్మానియా ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ, వరంగల్ హెల్త్ సిటీ, హైదరాబాద్ నలువైపులా మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాల గురించి వివరించారు. మెడికల్ టూరిజం పాలసీతో తెలంగాణను గ్లోబల్ హెల్త్ హబ్‌గా మారుస్తున్నామన్నారు. టీ-డయాగ్నోస్టిక్స్ ద్వారా 134 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామనీ, ఇందులో రోబోటిక్ సర్జరీలు, అవయవ మార్పిడి వంటి ఖరీదైన చికిత్సలను కూడా చేర్చామని గుర్తు చేశారు. ప్రతి జిల్లాల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేసి, ఉచితంగా కీమోథెరపీ అందిస్తున్నామన్నారు. డయాలసిస్ కేంద్రాల విస్తరణ, ట్రామా కేర్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐవీఎఫ్ సేవలు, ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి క్లినిక్‌లు వంటి విప్లవాత్మక మార్పులు తెచ్చామని వివరించారు.

# అక్రమ మద్యం నిల్వ

- మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- మండల ఎస్సై రామాకాంత్

**బలగం, బోయినిపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన పర్ష వేణుకుమార్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచుతున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు, బోయినిపల్లి ఎస్.ఐ ఎన్.రమకాంత్ తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. తనిఖీలో రూ. 4,400/- విలువ గల అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మద్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, అక్రమ మద్యం నిల్వ చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్.ఐ రమకాంత్ తెలిపారు.



# ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు

**బలగం, ఎల్లారెడ్డిపేట**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్ లో సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల రిజిస్టర్ పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో
# డిజిటల్ స్మార్ట్ దిశగా విప్లవాత్మక మార్పులు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**బలగం టీవీ, హైదరాబాద్**

వ్యవసాయ రంగానికి దిక్సూచిగా గ్లోబల్ సమ్మిట్ దోహదపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రైతు కుటుంబాలకు అండగా ఉంటామనీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని భరోసానిచ్చారు. వ్యవసాయ రంగంలో డిజిటల్ స్మార్ట్ దిశగా విప్లవాత్మక మార్పులు రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సోమవారం ఫ్యూచర్‌సిటీలో ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్‌లో గ్రామీణ వ్యవసాయరంగ వృద్ధి, రైతుల ఆదాయ పెంపు అనే అంశంపై మంత్రి తుమ్మల మాట్లాడారు. తమ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యవసాయం, అనుబంధ రంగాల ఆర్థిక వ్యవస్థ పరిణామం 34.6 బిలియన్ డాలర్లు మాత్రమే ఉందనీ, 2047 నాటికి దాన్ని 400 బిలియన్ డాలర్లకు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటిం చారు. నీటిపారుదల రంగం విస్తరణ, వైవిధ్యమైన పంటల సాగు, డ్రోన్లు, యాంత్రీకరణ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం, మార్కెట్ లింకేజీలు, ఈ-ట్రేడింగ్‌ను బలోపేతం చేయడం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తరణ, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీల వ్యవస్థలను బలోపేతం చేయడం, వ్యవసాయ స్టార్టప్‌లను బలోపేతం చేయడం, సేంద్రియ పద్ధతుల్లో సాగును ప్రోత్సహించడం వంటి అంశాల్లో దీర్ఘకాలిక లక్ష్యాలను వివరించారు. పొలం నుండి మార్కెట్ వరకు బలమైన వ్యవస్థలను నిర్మిస్తామన్నారు. ఈ సదస్సుకు ప్యానెలిస్టులుగా డాక్టర్ ఏ.కే.సింగ్( హార్టికల్చర్ మాజీ డీడీజీ), ఆసియా అభివృద్ధి బ్యాంకు సలహాదారు డాక్టర్ అంచ శ్రీనివాసన్, ప్రపంచ ఆహార బహుమతి గ్రహీత డాక్టర్ మోదడుగు విజయ్‌గుప్తా, కోసాంబ్ ఎమ్‌డీ డాక్టర్ జే.ఎస్.యాదవ్, ఆదిత్య బిర్లా గ్లోబల్ ట్రేడింగ్ ఎమ్‌డీ, సీఈఓ రాజేశ్ సోమాని, ఐఆర్ఆర్ఐ మాజీ హెడ్ డాక్టర్ సమరేందు మొహంతిలతో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.